అనంతను కరువు జిల్లాగా ప్రకటించాలి..

- ఉపాధి కూలీలకు 150 పనిదినాలు కల్పించాలి..
- రాష్ట్ర మహాసభల కరపత్రాల విడుదల..
- ఏపీ వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి

మహాసభల కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

విశాలాంధ్ర బ్యూరో–అనంతపురం: జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధి కూలీలకు 150 పనిదినాలు కల్పించాలని అనంత జిల్లాను కరువుజిల్లాగా ప్రకటించాలని సీపీఐ అనుబంధం ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్ లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ముందుగా సెప్టెంబర్ 25,26,27 తేదీల్లో బాపట్లలో జరిగే ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం 22 వ రాష్ట్ర మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి మాట్లాడుతూ ఈనెల 10,11తేదీల్లో తాడిపత్రిలో వ్యకాస జిల్లా మహాసభలు విజయవంతంగా పూర్తి అయ్యాయని తెలిపారు. ఈ నేపథ్యంలో పలు తీర్మానాలు చేశామన్నారు. ప్రధానంగా జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించి ఉపాధి కూలీలకు 150 పనిదినాలు కల్పించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో భూమి లేని నిరుపేదలకు కోనేరు రంగారావు కమిటీ సిఫార్స్ ను అమలు పరిచి ఒక్కో రైతుకు ఎకరా భూమి కేటాయించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా జిల్లాలో అనేక ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు ఉన్నాయని వీటన్నింటినీ భూమిలేని నిరుపేదలకు పంపిణీ చేయాలన్నారు. జగనన్న కాలనీల పేరుతో జిల్లాలో 71 వేల ఇళ్ళు కేటాయించామని వైసిపి ప్రభుత్వం గొప్పలు చెబుతోందే గాని అమలు చేసిన దాఖలాలు లేవని విమర్శించారు. పలుచోట్ల పట్టాలు పంపిణీ చేశారని, అయితే ఇప్పటివరకు ఇళ్ళ స్థలాలు చూపించలేదని చెప్పుకొచ్చారు. పలుచోట్ల చెరువులు, కుంటల్లో ఇళ్ళ పట్టాలు ఇచ్చారని అలాంటి ప్రాంతాల్లో నిరుపేదలు ఎలా నివాసం ఉంటారని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ప్రస్తుతం రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని ప్రభుత్వం జగనన్న ఇంటికి ఇస్తున్న లక్షా ఎనభైవేలు చాలదని రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నుతన కమిటిని మీడియాకు విడుదల చేశారు. జిల్లా అధ్యక్షుడుగా రంగయ్య, ప్రధాన కార్యదర్శిగా కేశవరెడ్డి,ఉపాధ్యక్షుడిగా జాఫర్, సంగప్ప, నాగరాజు, ఉప ప్రధాన కార్యదర్శిగా పెదయ్య, కార్యదర్శులుగా బండారు శివ, చిన్న రాయుడు, దేవేంద్ర, శ్రీనివాసులు, కోశాధికారిగా నాగమణి 71 మందితో కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

టిప్పరు కారు ఢీ ఐదుగురికి గాయాలు

విశాలాంధ్ర–యాడికి: టిప్పరు, కారు ఢీకొన్న ప్రమాదంలో ఐదుగురికి గాయాలైన సంఘటన బుధవారం యాడికి గ్రామ శివారులో జరిగింది, చెన్నై నుంచి ఆదోనికి వెళుతున్న కారును టిప్పర్ ఢీకొనడంతో కారులోని ఐదుగురికి గాయాలు కాగా ఒకరికి సీరియస్‌గా ఉన్నట్లు తెలిపారు. ఎస్సై గురు ప్రసాద్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని గాయాలైన వారిని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఆర్థిక సహాయం

విశాలాంధ్ర–శింగనమల: గార్లదిన్నె మండలం కల్లూరు ఆర్ఎస్ గ్రామ నివాసి బండి ఖాసిం మనవరాలు పర్వీన్ భాను వివాహానికి శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటి మదుగు కేశవరెడ్డి రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు.

పొలాలకు నీరిచ్చే, మార్గం ఆలోచించాలి

రాయదుర్గం –విశాలాంధ్ర: రైతు పంట పొలాలకు నీరు ఇచ్చే మార్గం ప్రభుత్వాలు ఆలోచించాలని సిపిఐ ఏపీ రైతు సంఘం రాయదుర్గం పట్టణంలోని బుధవారం రాయదుర్గం సీపీఐ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. రాయదుర్గం తాలూకా సీపీఐ కార్యదర్శి నాగార్జున మాట్లాడుతు రాయలసీమలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా కూడా రైతు పరిస్థితి చాలా బాధాకరంగా ఉంది. కరువు పరిస్థితులతో ప్రజానీకం కష్టాలతో కొట్టుమిట్టాడుతున్నారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నీరు ఇవ్వలేని పరిస్థితి ఉందని తెలిపారు. రాయలసీమలో పూర్తిగా పంటలు ఎండిపోయి దుస్థితి ఏర్పడిందన్నారు. దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు. ఇంత జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం ఒక ప్రణాళిక రూపొందించకపోవడం చాలా బాధాకరమన్నారు. ఈ పరిస్థితులలో రైతాంగానికి పూర్తిగా ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలి, బ్యాంకు రుణాలు రద్దు చేయాలి, లేనిపక్షంలో ప్రభుత్వాలు రైతులలో వ్యతిరేకత చూడాల్సిన పరిస్థితి ఎంతైనా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా కౌలు రైతులు 33 లక్షల మంది. ప్రభుత్వం అందరికీ రుణాలు ఇచ్చే చేస్తాము అని చెప్పి కేవలం లక్ష మందికి మాత్రమే ఇవ్వడం జరిగింది అన్నారు. మిగిలిన రైతులు దిక్కు తోచని పరిస్థితిలో విద్యుత్ సంక్షోభము ఎదుర్కొనే విధంగా ప్రణాళిక రూపొందించలేదు. ఈ క్రాఫ్ ఉంటేనే రైతులకు పథకాలని ప్రభుత్వం చెబుతుంది. ప్రతిసారి ఈ క్రాఫ్ విధానాల్లో మార్పులు దీనివల్ల రైతులు ప్రభుత్వ స్కీములందక నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఈ విధానాన్ని మార్పు చేయాలని డిమాండ్ చేశారు. వర్షాభావం వల్ల రైతులకు పూర్తిగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రాప్ 10 నుండి 20% లోపు మాత్రమే జరిగిందన్నారు. కార్యక్రమంలో సీపీఐ రాయదుర్గం పట్టణ కార్యదర్శి కోట్రేష్, ఏపీ రైతు సంఘ తాలూకా సహాయక కార్యదర్శి తిప్పేస్వామి, సీపీఐ పట్టణ ఇంచార్జ్ నర్సింహులు, ఏఐవై ఎఫ్ తాలూకా అధ్యక్షులు కుమార్ నాయక్ పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సిద్ధం

- కలెక్టర్ ఎం.గౌతమి

విశాలాంధ్ర–అనంతపురం వైద్యం: తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి బుధ వారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ లోని విసి హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ యం.గౌతమి, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, నగర పాలక సంస్థ కమిషనర్ భాగ్యలక్ష్మి, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ కిరణ్ కుమార్‌రెడ్డి, డిసిహెచ్ఎస్ పాల్ రవికుమార్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, డీపీఓ ప్రభాకర్‌రావు, డిఈఓ నాగరాజు, డీఎల్‌డీఓ ఓబులమ్మ, డిఐఓ యుగంధర్, మున్సిపల్ కమిషనర్‌లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండలో టిడిపి రిలే దీక్షలు

విశాలాంధ్ర–ఉరవకొండ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు బుధవారం ఉరవకొండ పట్టణంలో టిడిపి నాయకులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. సీఎం డౌన్ డౌన్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. నిజాయితీ పరుడైన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని అక్రమంగా జైల్లో పెట్టి వైసిపి నాయకులు పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండతో పాటు మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఆపార్టీ నాయకులు కార్యకర్తలు ఈ రిలే నిరాహారదీక్షల కార్యక్రమంలో పాల్గొని నిరసన తెలిపారు.

ఈ నెల 14 నుండి 16 వరకు ట్రాఫిక్ మళ్లింపు

విశాలాంధ్ర–అనంతపురం వైద్యం : గుంతకల్లు రైల్వే డివిజన్ సీనియర్ సెక్షనల్ ఇంజనీర్ జి.రవిబాబు అనంతపురము, సెప్టెంబర్ 13 : పామిడి నుండి కొండాపురం వరకు కలిపే కొండాపురం గేట్ వద్ద లెవెల్ క్రాసింగ్ పోర్షన్ ట్రాక్ మరమ్మతులు చేయడానికి కల్లూరు–పామిడి సెక్షన్ల మధ్య పి ఎం డి లో ఉన్న కె ఎం -244/42-44 వద్ద ఎల్ సి గేట్ నంబర్- 145 ను 03 (మూడు) రోజుల పాటు అనగా 14/09/2023 నుండి 16/09/2023 వరకు మూసివేయనున్నట్లు గుంతకల్లు రైల్వే డివిజన్ సీనియర్ సెక్షనల్ ఇంజనీర్ జి.రవిబాబు ఒక ప్రకటనలో తెలయజేశారు. కావున, పై మార్గంలో ట్రాఫిక్ మళ్లింపు చేస్తున్న దృష్ట్యా ఆ మార్గంలో వెళ్లే ప్రజలు 14/09/2023 నుండి 16/09/2023 వరకు 03 (మూడు) రోజుల పాటు ఇతర మార్గాల ద్వారా ప్రయానించాలని ఆ ప్రకటనలో తెలిపారు.

బీటెక్ పరీక్ష ఫలితాలు విడుదల..

విశాలాంధ్ర – జేఎన్టీయూ ఏ: జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం పరిధిలో బీటెక్ మొదటి సంవత్సరం రెండవ సెమిస్టర్ (అర్20) రెగ్యులర్ , సప్లిమెంటరీ ఫలితాలు, మొదటి సంవత్సరం ఒకటవ సెమిస్టర్ (ఆర్ 20) సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ ఆచార్య ఇ. కేశవరెడ్డి , కంట్రోలర్ అఫ్ ఎక్సామినేషన్ ఆచార్య బి. చంద్ర మోహన్ రెడ్డి తెలిపారు. పరీక్షా ఫలితాల కోసం జేఎన్టీయూ వెబ్ సైట్ తెలుసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

నూతన వాలంటరీలకు నియామక పత్రాలు అందజేత

విశాలాంధ్ర–శింగనమల: మండల వ్యాప్తంగా ఖాళీగా ఉన్న వాలంటరీ పోస్టులను భర్తీ చేసి ఎంపికైన వారికి నియామక పత్రాలు అందించినట్లు డీసీఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామ్ రెడ్డి, ఎంపీడీవో నిర్మలా కుమారి, ఎంపీపీ యోగేశ్వరి బుధవారం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఖాళీగా ఉన్న వాలంటరీ పోస్టులను భర్తీ చేశామని, అందులో భాగంగా వాలంటరీలుగా నియమించబడిన వారికి నియామక పత్రాలు అందించామని తెలియజేశారు. .వాలంటరీలుగా నియమించబడిన వారు వారికి కేటాయించిన 50 గృహాలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆ గృహాలకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ వెంకట రమణ, రామకృష్ణ నాయక్, జయపాల్, అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం ..

విశాలాంధ్ర–యాడికి: మండల కేంద్రంలోని కమలపాడు రోడ్, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో బుధవారం కొట్టాలపల్లి గ్రామానికి చెందిన కొమ్మ సోమలింగారెడ్డి (రిటైర్డ్ హెడ్మాస్టర్,)భార్య నరస్వతమ్మ మనవడు సాయి సిద్దార్థ 18వ పుట్టినరోజు సంద ర్భంగా అతని తల్లిదండ్రులు కొమ్మ కిరణ్ కుమార్, భార్య ఉమాదేవి అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ ఫౌండర్ బత్తుల ప్రసాద్, ఆశ్రమంలో వారందరూ సాయి సిద్దార్థను ఆశీర్వదించి కృతజ్ఞతలు తెలిపారు.

ఆత్మహత్యాయత్నాన్ని అడ్డుకున్న పోలీసులు

విశాలాంధ్ర–శింగనమల: ఆత్మహత్యాయత్నానికి సిద్ధమైన ఓ కుటుంబాన్ని పోలీసులు కాపాడారు. వెస్ట్ నరసా పురం గ్రామానికి చెందిన కురువ నగేష్ గొర్రెలు కాచుకుంటూ జీవనం కొనసాగిస్తుం దేవాడు. గొర్రెలు మేపుటకు, కుటుంబ అవసరాల కొరకు, దాదాపు 24 లక్షల రూపాయలు అప్పు చేశాడు. అయితే అప్పు ఇచ్చిన వారి ఒత్తిడి ఎక్కువ కావడంతో తక్కువ ధరకు 14 లక్షలకు గొర్రెలమ్మి అప్పిచ్చిన ప్రతి ఒక్కరికి రూ.40 వేల చొప్పున కట్టినానని, అంతే కాకుండా నా ఇంటిని బలవంతంగా వారి పేర రాయించుకున్నారని, నా ద్విచక్ర వాహనాన్ని కూడా తీసుకెళ్లారని, ఇకనా దగ్గర ఇవ్వడానికి ఏమీ లేదని, రోజు అప్పు ఇచ్చినవారు ఇంటి వద్దకు వచ్చి నోటికి ఇష్టం వచ్చినట్లు తిడుతున్నారని, అవి భరించలేక సమస్యలకు పరిష్కారం చావేనని శింగనమల చెరువులో దూకి చచ్చి పోదామని నా భార్య ముగ్గురు పిల్లలతో కలిసి వచ్చినట్లు తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు చెరువులో పడేందుకు వచ్చారని ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో వెంటనే వారిని రక్షించి శింగనమల పోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చినట్లు పోలీసులు తెలిపారు.

15న అగ్రిగోల్డ్ బాధితులు చలో విజయవాడ

పోస్టర్లను విడుదల చేసిన బాధితుల సంఘం నాయకులు

విశాలాంధ్ర–ఉరవకొండ: అగ్రిగోల్డ్ బాధితుల న్యాయ పోరాటానికి ఈ నెల 15 విజయవాడలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు అగ్రిగోల్డ్ కస్టమర్స్ ఏజెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సిద్దేశ్వర పిలుపునిచ్చారు. అగ్రి గోల్డ్ బాధితుల శంఖారావ దీక్షకు సంబంధించిన పోస్టర్లను బుధవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో విడుదల చేశారు. రాష్ట్రంలో 32 లక్షల మంది కష్టార్జితాన్ని అగ్రిగోల్డ్ గజ దొంగలు దోచుకున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉండగా అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తానని మాట ఇచ్చి నేడు మడమ తిప్పారన్నారు. అగ్రిగోల్డ్ బాధితు లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 15న విజయవాడలో జరుగే భారీ బహిరంగ సభకు బాధితులందరూ హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ పార్టీ ఉరవకొండ మండల కార్యదర్శి తలారి మల్లికార్జున, ఉరవకొండ మండల ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్షులు తిమ్మరాజు, బాధితులు మల్లేష్,రంగస్వామి, చలపతి పాల్గొన్నారు.

జిల్లాలో తక్కువ కాలం పని చేసినా ఎక్కువ సంతృప్తినిచ్చింది

జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు

విశాలాంధ్ర–అనంతపురం వైద్యం: అనంతపురం జిల్లా నుండీ బదిలీపై వెళ్తున్న ఎస్పీ కె.శ్రీనివాసరావుకి జిల్లా ఏ.ఆర్ పోలీసు విభాగం ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో ఈరోజు గార్డ్ ఆఫ్ హానర్ నిర్వహించి అభిమాన వీడ్కోలు పలికారు. జిల్లా ప్రజలు, పోలీసులు చూపించిన ప్రేమ, అభిమానం ఎల్లవేళల మరువలేనని ఎస్పీ వెల్లడి తక్కువ కాలం పని చేసినా ఎక్కువ సంతృప్తినిచ్చింది. ఇక్కడి సిబ్బంది మంచి సమన్వయంతో పని చేస్తుండటం శుభపరిణామం. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కుటుంబ సభ్యులు, సెబ్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ, డీఎస్పీలు బి.శ్రీనివాసులు, సీఎం గంగయ్య, యు.నరసింగప్ప, జి.ప్రసాదరెడ్డి, బి.వి.శివారెడ్డి, మునిరాజ్ (ఏ.ఆర్), సి.ఐలు జాకీర్ హుస్సేన్, ఇందిర, విశ్వనాథ చౌదరి, దేవానంద్, రెడ్డెప్ప, శివరాముడు, ధరణీకిశోర్, ప్రతాప్ రెడ్డి, నరేంద్రరెడ్డి, నాగార్జునరెడ్డి, ఆర్ఐలు హరికృష్ణ, రాముడు, లీగల్ అడ్వైజర్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్పీ సిసి ఆంజనేయ ప్రసాద్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సుధాకర్‌రెడ్డి, తేజ్ పాల్, సరోజ, పలువురు ఎస్సైలు, ఆర్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబుని తక్షణమే విడుదల చేయాలి

టిడిపి ఆధ్వర్యంలో రిలే దీక్షలు

విశాలాంధ్ర–గుంతకల్లు : చంద్రబాబు తోడుగా ఒక నియంత పై పోరాటం కోసం టిడిపి మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో బాబుతో నేను సైతం అంటూ గుంతకల్లు మాజి మార్కెట్ యార్డ్ చేర్మన్ గుమ్మనూరు వెంకటేష్, కసాపురం రంజాన్, కురుబ శివన్న, ప్రసాద్ రెడ్డి, గిడ్డయ్య,పులికొండ,సరస్వతి,కృష్ణ నాయక్, సుధాకర్, ఉడదాల శివ, కరెంట్ శివ,బి.లక్ష్మి నారాయణ, చిన్నయాళ్లప్ప రిలే నిరాహార దీక్షలో కూర్చొన్నారు..రిలే నిరాహార దీక్షలో కూర్చున్న నాయకులకు సాయంత్రం 5గంటలకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. గుంతకల్లు మాజి ఎమ్మెల్యే ఆర్. జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ ఐటీ ఉద్యోగులు, బాబుపై అక్రమ కేసులు బనాయించి జగన్ రెడ్డి ప్రభుత్వం పైశాచిక ఆనందం పొందుతుందని , వారి మంత్రులకు త్వరలోనే బుద్ధి చెబుతామని తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు బండారు ఆనంద్, టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణారెడ పాల్గొన్నారు.

కడిగిన ముత్యం బాబు

విశాలాంధ్ర–బ్రహ్మసముద్రం: ప్రతిపక్ష నాయకుడు 14 సంవత్సరాల రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన మహనీయుడు నారా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యం అని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఉమామహేశ్వర నాయుడు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎన్టీఆర్ భవన్ ముందు మాట్లాడుతూ రాక్షస ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు పాటుపడాలని పిలుపునిచ్చారు.

అర్హులందరికీ పింఛన్లు

విశాలాంధ్ర–ఉరవకొండ: రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి పార్టీ ప్రభుత్వం కులమత రాజకీయాలకి అతీతంగా అర్హులైన వారందరికీ కూడా పింఛన్లు మంజూరు చేసిందని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి అన్నారు. ఉరవకొండ మండలానికి మంజూరైన 619 నూతన పింఛన్లను బుధవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో లబ్ధిదారులకు ఆయన అందజేశారు. జగన్ ముఖ్యమంత్రి నాలుగేళ్ళలో ప్రభుత్వం 28 లక్షల కొత్త పింఛన్లు మంజూరు చేసిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లలిత, వైస్ ఎంపీపీ నరసింహులు,ఉప సర్పంచ్ వన్నప్ప,పార్టీ పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు, ఎంపీడీఓ అమృత్ రాజ్, ఇంచార్జ్ ఈఓ రమణ, వార్డు సభ్యులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

క్లాప్ ఆటో డ్రైవర్లకు జీతాలు చెల్లించాలి

బిక్షాటన చేసిన డ్రైవర్లు...

విశాలాంధ్ర–గుంతకల్లు : మున్సిపల్ పరిధిలో చెత్త సేకరణ క్లాప్ ఆటో డ్రైవర్లకు వెంటనే జీతాలు చెల్లించాలని ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు వీరభద్రస్వామి డిమాండ్ చేశారు.బుధవారం ఏఐటీయూ సీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తలారి సురేష్ ఆధ్వర్యంలో సీపీఐ కార్యలయం నుండి మున్సిపల్ కార్యాలయం వరకు బిక్షాటన చేశారు.అనంతరం ఆటో డ్రైవర్లతో కలిసి మున్సిపల్ కార్యలయం వద్ద నిరసన చేపట్టారు.ఈసందర్భంగా వీరభద్రస్వామి మాట్లాడుతూ.. రెడ్డి ఏజెన్సీ మ్యాన్ ఫవర్ అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా ఆటో డ్రైవర్లు పని చేస్తున్నా రూ. 15వేలు చెల్లిస్తామని చెప్పి రూ. 9275 మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. ఇచ్చే కొద్దిపాటి జీతాలు ఐదు నెల లుగా ఇవ్వకుండా పెండింగ్‌లో ఉంచారన్నారు. కనీస వేతనం రూ 21 వేలు ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎన్ ఎండి గౌస్, సిపిఐ నాయకులు ఉమ్మర్ భాష,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకుడు నరసయ్య, క్లాప్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

నార్పలలో పట్టాలు పంపిణీ చేయాలి

: సిపిఐ నేతల డిమాండ్

విశాలాంధ్ర –శింగనమల: పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని సిపిఐ శింగనమల నియోజకవర్గ కార్యదర్శి టి.నారాయణ స్వామి, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి రాము, నార్పల మండల కార్యదర్శి గంగాధర్ ల ఆధ్వర్యంలో నార్పల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి టి.నారాయణస్వామి మాట్లాడుతూ నార్పల సిపిఐ కాలనీలోని వాసముంటున్న టువంటి పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పట్టాలు మంజూరైతే పక్కా ఇల్లు నిర్మించుకునేందుకు అవకాశం ఉంటుందని, అంతేకాకుండా కాలనీలో డ్రైనేజీలు సిసి రోడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నార్పల మండల సహాయ కార్యదర్శి రమేష్, రైతు సంఘం మండల కార్యదర్శి జోషఫ్, లలితమ్మ, కార్యదర్శి నాగరాజు, పెద్దన్న నారాయణప్ప, పెద్దన్న గూగూడు పెద్దక్క, సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

మఠం ఆస్తులపై పోరాటం కొనసాగిస్తాం

అవధూత తిక్కరామయ్య స్వామి సేవా సొసైటీ ప్రెసిడెంట్

విశాలాంధ్ర–తాడిపత్రి: తిక్క రామయ్య స్వామి మఠం ఆస్తులను కాపాడడానికి పోరాటం చేస్తూనే ఉంటామని శ్రీ అవధూత తిక్క రామయ్య స్వామి సేవా సొసైటీ ప్రెసిడెంట్, ఎమ్మార్పీఎస్ రాయలసీమ ఇంచార్జ్ ఆర్. శ్రీనివాసులు ఎండోమెంట్ అధికారులను డిమాండ్ చేశారు. బుధవారము పట్టణంలోని యల్లనూరు రోడ్లో విలేకరుల సమావేశంలో మాట్లాడు తూ పట్టణ నడి బొడ్డున ఉన్న రాగితోట పాలెంలోని తిక్క రామయ్య స్వామి మఠం ఆస్తులను చాలామంది అన్యక్రాంతం చేసుకున్నారు. కానీ సొమ్మొకడిది సోకొకడిది అన్నట్టుగా తిక్క రామయ్య స్వామి మఠం స్థలాలను కోట్లు విలువ చేసే ఆస్తులు ఉండి కూడా దీపారాధనకు నోచుకోని విధంగా ఉందన్నారు. వాటిని వెంటనే రద్దు చేసి ఎండోమెంట్ అధికారులు స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ విషయంపై సంబంధిత అధికారు లకు ఎన్నోమార్లు వినతి పత్రాలు ఇచ్చినా స్పందన లేకపోవడంతో జిల్లా కోర్టుకెళ్లగా ఆక్రమ దారులకు ఈనెల 21న జిల్లా కోర్టుకు హాజరు కావాల్సిందిగా నోటీసులు ఇచ ఇచ్చిందన్నారు. ప్రాణ త్యాగాలకైనా వెనకాడమని తెలిపారు. సొసైటీ సభ్యులు చంద్ర శేఖర్, రామంజినమ్మ, మహేష్, రాము పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర–బొమ్మనహాల్: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే వైకాపా ప్రభుత్వ లక్ష్యమని గ్రామ సర్పంచ్ శకుంతల రామాంజనేయులు పేర్కొన్నారు. బుధవారం బొమ్మనహాల్ మండలం డి.వన్నూరు గ్రామంలో సచివాలయం -1లో 12 పింఛన్ లు సచివాలయం -2 లో 15 పింఛనులు మొత్తం పింఛన్లు 27 పింఛన్ లు సర్పంచ్ శకుంతలమ్మ రామాంజనేయులు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్లు నారాయణ, సుధాకర్, ఎంపీటీసీ శ్రీదేవి రామకృష్ణ, హై స్కూల్ కమిటీ చైర్మన్ బండూరు వన్నూరు స్వామి, జలేంద్ర, కాలేకుర్తి వన్నూరుస్వామి, అడవి రాముడు, గోపాల్, పోతప్ప, నాగరాజ్, వన్నూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.

సాగు భూముల పట్టాల కోసం అన్నదాతలు ఎదురుచూపు

- సాగు రైతులకు అండగా సిపిఐ
- మండల సిపిఐ కార్యదర్శి వంకమద్ది రమణ

విశాలాంధ్ర-ఎన్‌పి కుంట : మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో పేదలు ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటూ పట్టాల కొరకు ఎదురుచూస్తున్నారని మండల సిపిఐ కార్యదర్శి వంకమద్ది జి.రమణ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నాలుగు నెలల క్రితం రైతులకు పట్టాలిస్తామని క్షేత్రస్థాయిలో రెవెన్యూ సిబ్బంది ప్రజలకు తెలియజేయడంతో సాగు చేసుకుంటున్న పేదలు రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగి తమ భూములను సర్వేయర్లతో కొల తలు కొలతలు వేసి నెలలు గడుస్తున్న వారికి పట్టాలు అందించే పరిస్థితులు కాన రాకపోవడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. ప్రభుత్వ భూమిని తరాల నుంచి సాగుచేసుకుంటున్న తమకు పట్టాలు అందించేసరికి తమ పేర్లు కను మరుగు అవుతున్నాయని పలువురు లబ్ధిదారులు బహిరంగంగా చెప్పుకుం టున్నారు. కొలతలు వేసే సమయం లో ప్రతి ఒక్కరికీ పట్టాలు అందిస్తా మని చెప్పిన అధికారులు జాబితా తయార య్యేసరికి కొంత మంది పేర్లు మిస్సింగ్ అయినాయని చెపుతున్నారని, అదీ కాకపోతే మీకు భూమి ఉందని చెప్పి తొలగించడంతో పాటు మీకు అధికంగా భూమి ఉందని అంటూ తొలగించిన పరిస్థితులు గతంలో ఉన్నాయని ఈసారి కూడా అదే పరిస్థితి తలెత్తకుండా సాగు చేస్తున్న ప్రతి రైతుకు పట్టాలు ఇవ్వాలని కోరారు. అర్హులైన రైతులకు అన్యాయం జరిగితే సిపిఐ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. మండల సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

అరాచక పాలన సాగిస్తున్న సీఎంను సాగనంపుదాం

సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

విశాలాంధ్ర-పెనుకొండ: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా బుధవారం పెనుకొండ లోనీ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట తెలుగుదేశం పార్టీ శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే బికె.పార్థసారధి ఆధ్వర్యంలో నిర్వహించిన సంఘీభావ దీక్షకు సత్యసాయి జిల్లా నాయకులు మద్దతు తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శివేమయ్య. మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి పరిపాలన అప్పుల పరిపాలన కొనసాగుతుందని రాష్ట్రంలో అభివృద్ధి లేదు గాని అరాచకం ఎక్కువగా ఉందని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి వచ్చిన ఆదాయాన్ని ముఖ్యమంత్రి నలుగురు వ్యక్తులు పెట్టుకుని దోచుకో దాచుకో అనే సిద్ధాంతాన్ని పాటిస్తున్నాడని ఆరోపించారు. కష్టపడి పనిచేసిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జైలు పాలు చేశారని అధికార మార్పిడి తప్పదనే ఉద్దేశంతో ప్రతిపక్షాలపై అక్కసు వెలుగోక్కుతున్నారని లోకేష్ యువగళం పాదయాత్రకు వచ్చిన ఆదరణ చంద్రబాబు చేస్తున్న పర్యటన పవన్ కళ్యాణ్ చేస్తున్న వారాహి యాత్ర వల్ల సిపిఐ పార్టీ చేస్తున్న బస్సు యాత్ర వల్ల అధికార పార్టీకి గుండెల్లో రైలు పరిగెత్తుతున్నందున ప్రతిపక్ష నాయకులు పరిపాటిగా మారిందని, పద్ధతులు మార్చుకోకపోతే త్వరలోనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెబుతారని అభివృద్ధి చేసేది లేక అనగదొక్కే విధానాన్ని చేపట్టారని కావున ఇప్పటికైనా ప్రజలు మేల్కొనాల్సిన అవసరం ఉన్నదని ఆయన తెలిపారు.ఈ దీక్షలో పాల్గొన్న ఏపి రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాటమయ్య . పెనుకొండ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి శ్రీరాములు. రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి. జెవి రమణ. ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి.బిల్లు కుళ్లాయప్ప. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మహాదేవ.సిపిఐ సోమందేపల్లి మండల కార్యదర్శి.బాలస్వామి.సిపిఐ నాయకులు వెంకటలక్ష్మి తెదేపా నాయకులు కురుబ కృష్ణమూర్తిసుబ్బా రత్నమ్మ, రామకృష్ణ, భాను, కీర్తి, సిద్దలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర-ఎన్ పీ కుంట: ప్రస్తుత కాలంలో రైతులు చిరుధాన్యపు పంటలపై దృష్టి సారించి దిగుబడులను పెంచుకోవడంతో పాటు వారి ఆరోగ్యాన్ని కాపాకోవచ్చని గృహ సంరక్షణ శాస్త్రవేత్త కే.సుధా రాణి పేర్కొన్నారు. రెడ్డి పల్లె కృషి విజ్ఞాన కేంద్రం , జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో బుధవారం దనియాన్ చేరువు మర్రికొమ్మ దిన్నే గ్రామాల్లోని వాటర్ షేడ్ రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కె.సుధారాణి, కేవికే గృహ సంరక్షణ శాస్త్రవేత్త ఆహారంలో పాటించాల్సి మెలకువలు, ఆహార పోషక విలువలు, ఆహారకల్తీ సాముహిక పెరటి తోటల ప్రాముఖ్యతను తెలియజేశారు. పశు వైద్యాధికారి డా. రఘు కరణ్ సర్జన్ పశువైద్య పరిశోధన క్షేత్రం, సిద్దరామాపురం పశు డాక్టర్ రఘు కిరణ్ మాట్లాడుతూ గొర్రెలు మేకల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, టీకాలు, బ్రీడింగ్ యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. శాస్త్రవేత్త మాధవి సలహాలు అందించారు.

చంద్రబాబు బయటకు రావాలని పూజలు

విశాలాంధ్ర -అగళి : రిమాండ్ లో ఉన్న జాతీయ టీడీపీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రిమాండ్ నుంచి ఆణిముత్యంలా బయటకు రావాలని కోరుతూ నియోజకవర్గ ఇన్చార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో శ్రీ శంకరలింగేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం ఘనంగా పూజలు నిర్వహించారు. నారా చంద్రబాబు నాయు ఆరోగ్యంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించి 1,116 కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం మసీదులో ప్రార్థన మడకశిర నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి, అగలి జడ్పీటీసీ ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి, మాజీ కన్వీనర్ సౌకత్ అలీ, మాజీ ఎంపీపీ నరసింహప్ప, మండల ప్రధాన కార్యదర్శి జయన్న, మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు సర్వేయర్ హనుమంత రాయప్ప, శివన అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బదిలీ ఎంపిడిఓకు వీడ్కోలు నూతన ఎంపీడీవోకు సన్మానం

విశాలాంధ్ర- అగళి : అగళి మండలం ఎంపీడీవోగా పదవి బాధ్యతలు చేపట్టిన రవి ప్రసాద్‌కు ఎంపీపీ రేణుకమరాజు మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఎంపీడీవో రవిప్రసాద్ ఘనంగా సన్మానించారు. పూల మాలలు వేసి శాలువా కప్పి కేక్‌ను కట్ చేసి స్వాగతం పలలుకగా ఇక్కడ ఇంచార్జ్ గా పనిచేస్తున్న ఎంపిడిఓ బదిలీ పై హిందూపురం వెళ్లడంతో అయనకు మండల పరిషత్ సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ రేణుక కామరాజు, ఏవో శ్రీనివాసరావు, ఈఓఆర్‌డి పద్మ, సీనియర్ అసిస్టెంట్ రహమాన్, జూనియర్ అసిస్టెంట్ అమృత, పంచాయతీ కార్యదర్శి ఫణి కుమార్, కోఆప్షన్ సభ్యుడు నాసిర్ సాబ్, ఎంపీటీసీ సభ్యులు మంజుల, సతీష్, లింగమ్మ, బసవరాజు, మండల ఉపాధ్యక్షురాలు గాయత్రి, హేమంత్ రాజ్, సర్పంచులు లక్ష్మమ్మ, హనుమంతురాయప్ప, నరసమ్మ మధు, శివకుమార్, వైకాపా నాయకుడు హర్షవర్ధన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలు చేపట్టరాదు

విశాలాంధ్ర గుడిబండ:- మండల కేంద్రంలోని ప్రభుత్వ భూముల్లో ఎలాంటి అక్రమ కట్టడాలు చేపట్టరాదని తహశీల్దార్ నాగభూషణం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని 851/4, 5 లలో దాదాపు 1.94 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని, ఈ సర్వే నంబర్లలో ఎవరూ ఎలాంటి కట్టడాలు చేపట్టినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు.

దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర గుడిబండ:- మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గణితం బోధించుటకు గెస్ట్ లెక్చరర్లుగా పనిచేయడానికి ఆసక్తి గలవారు ఈనెల 14వ తేదీ గురువారం సాయంత్రం ఐదు గంటల లోపల దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు అర్హత పీజీ డిగ్రీలో 50 శాతం పై మార్కులు సాధించిన వారు అర్హులని తెలిపారు

నూతన వైఎస్ఆర్ పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-ఓడిచెరువు రూరల్: మండలంలోని టి.కుంట్లపల్లి పంచాయతీ పరిధిలోని కుంట్లపల్లి, మిట్టపల్లికి చెందిన మొత్తం 60 వైయస్సార్ కొత్త పెన్షన్ మంజూరు అయ్యాయి. సర్పంచ్ శ్రీదేవి ఆధ్వర్యం లో సచివాలయం కన్వీనర్ చంద్రమౌళి చేతుల మీదుగా 4గురు డప్పు కళాకారులకు, వృద్ధాప్య పింఛన్లు 26 వికలాంగులు 6గురికి, వితంతువులు 14, చర్మ కళాకారులకు చెందిన 10మందికి మొత్తం 120 నూతన పెన్షన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, వైఎస్సార్ సీపీ నాయకులు, వాలంటీర్స్, గృహ సారథులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండల వ్యాప్తంగా నూతనంగా మంజూరైన 317 పింఛన్లు మంజూరు కావడంతో వాటిని లబ్ధిదారులకు బుధవారం పంపిణీ చేశారు. కొత్తచెరువు మేజర్ గ్రామపంచాయతీలో 105 పింఛన్లు మంజూరు కాగా పంచాయతీ కార్యాలయం వద్ద మేజర్ పంచాయతీ సర్పంచ్ రాధా నాగరాజు, సింగల్ విండ్ అధ్యక్షులు నాగభూషణ, వైసీపీ నాయకుడు వాల్మీకి శంకర్, వీటిని పంపిణీ చేశారు. వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు వీటిని అందజేశారు. మండలంలోని 13 సచివాలయం లో లబ్ధిదారులకు వాటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రఫీ, వైసిపి నాయకులు బళ్లారి బాబు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్‌తో అవ్వాతాతల కళ్లలో ఆనందం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నల్లచెరువు: నల్లచెరువు మండల కేంద్రము, ఎంపీడీవో కార్యాలయం నందు ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్లను కదిరి శాసనసభ్యులు డాక్టర్ పివి సిద్దారెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో పెన్షన్ తీసుకుంటున్న అవ్వ తాతల కళ్ళల్లో ఆనందం ఎనలేనిదన్నారు. నేడు ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం నల్లచెరువు మండలానికి సంబంధించి 240మందికి నూతన పెన్షన్లు మంజూరయ్యాయన్నారు. కదిరి నియోజకవర్గంలో దాదాపు 45 వేలకు పైగా పెన్షన్లను అందజేస్తున్నామని, వీటన్నిటిని కూడా ప్రతినెలా ఒకటో తేదీ తెల్లవారక మునుపే వాలంటీర్ల ద్వారా ప్రతి పెన్షన్ దారునికి అందజేస్తున్నామన్నారు. ప్రభుత్వ ఉద్యోగికి ఏ విధంగా అయితే ఒకటో తేదీ నాడు జీతం వస్తుందో అదేవిధంగా పెన్షన్లను పెన్షన్‌దారు లకు జగనన్న ప్రభుత్వం అందజేస్తున్న దన్నారు. ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం విడతలవారీగా ప్రతి సంవత్సరం రూ.250లు పెంచుతూ రూ.3 వేల పెన్షన్‌ను అందించబోతున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రమణారెడ్డి, వైస్ ఎంపీపీలు నారాయణస్వామి, రామలక్ష్మమ్మ, సర్పంచుల సంఘం అధ్యక్షులు దాసరి శ్రీనాథ్ రెడ్డి, సర్పంచులు పంచరత్నమ్మ, యూసుఫ్, గంగాదేవి, ఎంపీటీసీలు భాస్కర్ రెడ్డి, అల్లాపల్లి లక్ష్మిదేవి, సుమియా, నరసింహారెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు జై చంద్రారెడ్డి రెడ్డి, డైరెక్టర్ ఆదిమూర్తి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ శంకర్ , జే సి ఎస్ మండల కన్వీనర్ రాజశేఖర్, పొలం మాధవరెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరిత విధానాలు మానుకోవాలి..

సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు

సమావేశంలో మాట్లాడుతున్న మధు

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరిత విధానాలకు స్వస్తి పలకాలని, పోలీసుల అక్రమ అరెస్టులను తీవ్రంగా తాము వ్యతిరేకిస్తున్నామని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం పట్టణంలో కేశవ నగర్ లో సిపిఐ పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిపక్షాలకు బావ స్వేచ్ఛ ప్రకటనకు విఘాతం కలిగించే విధంగా రాష్ట్ర ప్రభుత్వ ఆలంబిస్తుందన్నారు. జరిగిన నాలుగు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను, రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పై తీసుకున్న విధానాలను ప్రజలకు తెలియచేస్తే, అక్రమ కేసులు పెట్టి, భయాందోళన సృష్టిస్తున్నారు. అందుకనే రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ పాలనకు చరమ గీతం పాడేలా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్య దర్శి రవికుమార్, సహాయ కార్యదర్శి రమణ, ఏపీ చేనేత కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు వెంకట నారాయణ, వెంకట స్వామి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్య క్షులు సకల రాజా, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు పోతు లయ్య, పట్టణ కార్యదర్శి సాయికుమార్, సిపిఐ పట్టణ నాయకులు రంగయ్య, జింక కేశవ, శ్రీనివాసులు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడు పోరాటానికి కలిసి రావాలి

- మచ్చలేని నాయకుడి అరెస్టు అప్రజాస్వామికం
- పరిటాల శ్రీరామ్ పిలుపు

విశాలాంధ్ర-ధర్మవరం: 14 సంవత్సరాల ముఖ్యమంత్రి హోదాలో అనుభవం గల చంద్రబాబు నాయుడు అరెస్టు అప్రజా స్వామ్యమని, కేవలం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కక్షతో అరెస్టు చేయడం దారుణమని నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షను రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు పరిటాల శ్రీరామ్ టిడిపి నాయకులు, శ్రేణులు చేపట్టారు. తొలుత ఎన్టీఆర్ పరిటాల రవి చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పరిటాల శ్రీరామ్ విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సొంత బాబాయిని చంపించిన వ్యక్తి అని, స్కిల్ డెవలప్మెంట్ లో ప్రతి రూపాయికి లెక్క ఉందని అనవసరంగా చంద్రబాబుపై అరెస్టు చేయడం పట్ల తాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ పోరాటానికి ప్రజలతోపాటు ఉద్యోగులు, పోలీసులు కూడా కలిసి వచ్చినప్పుడే రాష్ట్రానికి తగిన న్యాయం చేకూరుతుందని తెలిపారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన బాబుతోనే తాను కూడా ఉన్నానని తెలిపారు. పరిటాల శ్రీరామ్ చేపట్టిన దీక్షకు జనసేన, కుల సంఘాలు, ఎమ్మార్పీఎస్ విద్యార్థి సంఘాల నాయకులు, మద్దతులను ప్రకటించారు. చంద్రబాబు అరెస్టును దేశవ్యాప్తంగా

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

- గర్భిణులకు సీడిపిఓ రాధిక అవగాహన

విశాలాంధ్ర-కదిరి: కదిరి రూరల్ మండలం బూరుగుపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో బుధవారం పౌష్టికార మహోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో సిడిపిఓ రాధిక పాల్గొనిఅనంతరం ఆమె మాట్లాడుతూ పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుంటే ఎలాంటి రోగాలు దరి చేరవని, చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని పిల్లల ఎదుగుదల శారీరక మానసిక వికాసం కోసం అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలన్నారు. శిశువు తల్లి గర్భంలో ఉన్నప్పటి నుండే తల్లి సరైన పోషకాహారం తీసుకోవడం వల్ల బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుదలకు తోడ్పాటు ఉంటుందన్నారు. గర్భవతులు సరైన సమయంలో వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలని ఆకుకూరలు, పండ్లు తీసుకోవాలన్నారు. దీంతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ రామలక్ష్మి, జిఎంఎస్‌కే పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధిని ఆకాంక్షించే ఏకైక నాయకుడు చంద్రబాబు

- టీడీపీ అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్

విశాలాంధ్ర-కదిరి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిని ఆకాంక్షించే ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడేనని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. బుధవారం మున్సిపల్ కార్యాలయం వద్ద బాబుకు తోడుగా ఒక నియంత పై పోరాటం కోసం మేము సైతం రిలే నిరాహార దీక్షలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి అధికార మదంతో నేరపూరిత ఆలోచనతో చంద్రబాబు నాయుడును జైల్లో పెట్టడం తగదన్నారు. 2004లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన అనంతరం తెలుగుదేశం పార్టీకి చెందిన 24 మందిని హత్య చేయించిన ఘనత వైఎస్ కుటుంబాని దని అన్నారు. చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా అనేకమందికి శిక్షణలో నైపుణ్యత కల్పించారని అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. రానున్న ఎన్నికలలో మరో మారు తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తేవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకురాలు పర్వీన్ బాను, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సురయ భాను, టిడిపి పట్టణ కార్యదర్శి డైమండ్ ఇర్ఫాన్, రవణమ్మ, మనోహర్ నాయుడు, ఖాదర్ బాషా రాజశేఖర్ బాబు పాల్గొన్నారు.

భారత జాతి సమైక్యత జాగృతి యే హిందీ

విశాలాంధ్ర-ధర్మవరం: భారత జాతి సమైక్యత జాగృతి యే "హిందీ" అని ప్రభుత్వ ఉన్నత పాఠశాల అయింది పండిట్ ఎం.వేణుగోపాలా చార్యులు తెలిపారు. గురువారం నిర్వహించే జాతీయ భాష హిందీ దినోత్సవం సందర్భంగా పలు విషయాలను తెలియజేశారు. భారత దేశ స్వాతంత్ర సమరంలో ప్రజల భాషగా, అనుసంధాన బాసగా, జాతిని ఐక్యం చేసి, జాతీయ భావాన్ని పెంపొందించి, స్వాతంత్య ఫలితాలు పొందేందుకు దోహద పడిన భాష హిందీ అని తెలిపారు. భారతదేశ రాజ్యాంగంలో అధికార భాషగా జాతీయ భాషగా పొందుపరిచిన విధంగా 14-9-1949 నుండి హిందీ అనునది ప్రజల సంస్కృతి, సభ్యత, సాంప్రదాయ, సద్భావాలను కాపాడుటలో ఎనలేని స్థానం కలిగి ఉన్నదని తెలిపారు. భారతీయులు అత్యధిక సంఖ్యలో మాట్లాడే భాషగా, ప్రజల భావాలను సమన్వయం చేసే భాషగా, దేశ సమగ్రతకు, సమైక్యతకు, దోహదము చేస్తున్న భాష హిందీ అని తెలిపారు. దశాబ్దాల క్రితమే హిందీని అధికార జాతీయ భాషగా గుర్తించినా కూడా, అమలులో మరికొంత సమన్వయం సాధించుటకై ప్రాంతీయ భాషలకు సముచిత స్థానం కల్పించాలని తెలిపారు. శ్రీ కొఠారి విద్యా కమిషన్ సూచించిన త్రిభాషా సూత్రాన్ని అమలుపరచుటకై పాఠశాల స్థాయిలో సమగ్రత సమైక్యత కొరకు, జాతీయ భాష హిందీ బోధన అమలుచేయాలని కోరారు.

ఏపీపీడీ ఎంప్లాయిస్ యూనియన్ గుర్తింపు పట్ల హర్షం

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్ర ప్రభుత్వం నుండి అతిపెద్ద అసోసియేషన్ అయిన ఏపీపీడీ ఎంప్లాయిస్ యూనియన్ కు జీవో నెంబర్ 97 ప్రకారం గుర్తింపు పట్ల శ్రీ సత్యసాయి జిల్లా రీజినల్ అధ్యక్షులు కేబి. నాగార్జునరెడ్డి, డిపో సీనియర్ నాయకులు శ్రీరాములు, ఏడీసీ, మల్లికార్జున రీజనల్ నాయకులు బి.నర్సింలు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం డిపోలో గేట్ మీటింగ్ ద్వారా విసి అండ్ ఎండికు, అలాగే పోరాడి సాధించుకున్న మన రాష్ట్ర నాయకత్వానికి వారు అభినందన శుభాకాంక్షలు తెలుపుతూ, సంబరాలు కార్యక్రమంలో నాయకులు లక్ష్మి, అరుణమ్మ, డిపో కార్యదర్శి ముస్తఫా, గ్యారేజ్ కార్యదర్శి మల్లికార్జున, సిస్టం సూపర్వైజర్ సుధాకర్ ఉద్యోగ సోదర, సోదరీమణులు పాల్గొన్నారు.

పేదలను ఆదుకోవడమే లక్ష్యం

- హజరత్ టిప్పు సుల్తాన్ జేఏసీ టీం..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో పేదవాళ్లను, ఒంటరిగా ఉండు మహిళలకు జీవనాధారం నిమిత్తం వారిని ఆదుకొనుటే లక్ష్యమని హజరత్ టిప్పు సుల్తాన్ జేఏసీ నిర్వాహకులు తెలిపారు. బుధవారం నిర్వాహకులు మాట్లాడుతూ కరోనా సమయంలో ఆక్సిజన్ ను వందలాది మందికి అందించడంలో మాకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. ఇందులో భాగంగానే నేడు ఏడుగురికి నెలకు సరిపడా నిత్యావసర సరుకులను మా టీం ద్వారా అందజేయడం మాకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని తెలిపారు. అదేవిధంగా షుగరు బిపి దయాలసిస్ లాంటి వ్యాధిగ్రస్తులకు సహాయం చేయదలచామని, 9550145786 కు ఫోన్ చేస్తే అర్హులైతే తప్పక ఆదుకుంటామని చెప్పారు. మా టీములో 176 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు.

ధర్మవరంలో స్కూల్ గేమ్స్ ప్రారంభం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో బుధవారం మండల స్థాయి స్కూల్ గేమ్స్ క్రీడలు ప్రారంభమయ్యాయి. ఈ క్రీడల్లో నోరు 200,800, 3000,1500 మీటర్ల పరుగు పందాలు జరిగాయి. షాట్ షాట్, డిస్‌తో, లాంగ్ జంప్, హై జంప్ క్రీడాంశాలు పోటీలు కూడా నిర్వహించారు. నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలకు మొదటి రెండు స్థానాలు సాధించిన వారిని ఎంపిక చేశామని పీడీలు రఘునాథరావు, నాగేంద్ర, ప్రతాప్, పద్మ, లక్ష్మీనారాయణ తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో బత్తలపల్లి, ముదిగుబ్బ, తాడిమర్రి, ధర్మవరం మండల క్రీడాకారులకు అథ్లెటిక్స్ ఈనెల 14వ తేదీ, 15వ తేదీలో గేమ్స్ నిర్వహింపబడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు.

ధర్మవరం కోర్టుకు సంబంధించిన కేసులను తరలించరాదు...

- బార్ అసోసియేషన్ కార్యదర్శి రాఘువేంద్ర.

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ధర్మవరం ఆర్డిఓ కోర్టుకు సంబంధించిన కేసులను తరలించరాదని కోరుతూ బుధవారం ఆర్డిఓ తిప్పే నాయక్‌కు వినతిపత్రాన్ని బార్ అసోసియేషన్ వారు వినతి పత్రాన్ని అందజేశారు.. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ కార్యదర్శి రాఘువేంద్ర మాట్లాడుతూ ఈ విషయాన్ని చర్చించేందుకు సమావేశాన్ని కూడా ఏర్పాటు చేసుకున్నామని, కలెక్టర్, ఆర్డీవో కనపరిచిన సూచన మేరకు ధర్మవరం ఆర్డీవో కోర్టులోని మన కేసులను తరలించరాదని తెలిపారు. దీనివల్ల ఇటు న్యాయవాదులకు అటు కక్షిదారులకు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ తోపాటు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

చంద్రబాబు క్షేమం కోరుతూ ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -రొళ్ల: రిమాండ్‌లో ఉన్న జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆణిముత్యంలా బయటకు రావాలని ఆకాంక్షిస్తూ తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో శ్రీ కొల్లాపూరి మహాలక్ష్మి అమ్మవారికి బుధవారం ఘనంగా పూజలు నిర్వహించారు. 1101 కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం మసీదులో నాయకులు కార్యకర్తలు ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు దాసిరెడ్డి, టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర కార్యదర్శి గురుమూర్తి, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి జి.కె ఈరన్న. క్లస్టర్ ఇంచార్జ్ భరత్. బ్యాడగిరే మూర్తి. బాలకృష్ణ. కృష్ణప్ప పాల్గొన్నారు.

ఘనంగా స్కూల్ లీడ్ కాంపిటీషన్

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండల కేంద్రంలోని పీవీఎస్ స్కూల్ నందు స్కూల్ లీడ్ కాంపిటీషన్ కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ పివి నాయుడు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులలోని సృజనాత్మకత వెలికితీసి పరిశీలనా సామర్థ్యాన్ని, అవగాహన శక్తిని పెంపొందింపజేస్తాయని తెలియజేశారు. శాస్త్రీయ దృక్పథం పెంచుకోవాలని పేర్కొన్నారు.

వైఎస్ఆర్ పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర - పరిగి : పరిగి, కొడిగెన హళ్లిలో నూతనంగా మంజూరు అయిన వికలాంగుల, వృద్ధాప్యం, వితంతుల వైయస్సార్ పెన్షన్లను లబ్దిదారులకు బుధవారం ఎమ్మెల్యే శంకర్ నారాయణ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్ పోయినది

ప్లాట్ డాక్యుమెంట్స్ 05-09-2023 తేదీన ధర్మవరం RTC బస్టాండ్ నందు పోగొట్టుకున్నాము. DC.NO : 1999/2001, 1990/2001, 227/2011 ఎవరికైనా దొరికిన ఎడల సమాచారం క్రింది సెల్ నంబర్లకు తెలుపగలరు. 9440751005, 8106735289

జాతీయ హిందీ భాషా దినోత్సవ శుభాకాంక్షలు

M.వేణుగోపాలాచార్యులు హిందిపండిట్
ప్రభుత్వ ఉన్నత పాఠశాల , ధర్మవరం , శ్రీ సత్యసాయి జిల్లా .

జాతీయ హిందీ భాషా దినోత్సవ శుభాకాంక్షలు

K.అజయ్ కుమార్ స్కూల్ అసిస్టెంట్ - హిందీ
BSR బాలుర ఉన్నత పాఠశాల , సంజయ్‌నగర్ , ధర్మవరం , శ్రీ సత్యసాయి జిల్లా .